బడుల్లో బోనాల సంబురాలు

మోపాల్(నిజామాబాద్‌రూరల్)/డిచ్‌పల్లి/నిజామాబాద్‌అర్బన్: నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లోని పలు ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లో శనివారం బోనాల పండుగ సంబురాలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఉపాధ్యాయినులు, విద్యార్థినులు సాంప్రదాయ దుస్తులు ధరించి వేడుకల్లో పాల్గొన్నారు. మోపాల్ మండలంలోని సిర్‌పూర్ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో టీచర్లు, విద్యార్థులు సరస్వతీ మాత దగ్గర బోనమించి, అమ్మవారికి నైవేద్యాన్ని సమర్పించారు. హెచ్‌ఎం సత్యనారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. డిచ్‌పల్లి మండలంలోని రాంపూర్ జెడ్పీహెచ్‌ఎస్ హైస్కూల్‌లో విద్యార్థులు, ఉపాధ్యాయులు బోనాలను డప్పువాయిద్యాలు, పోతరాజుల విన్యాసాలతో ఊరేగింపుగా సమీపంలోని మైసమ్మ ఆలయానికి వెళ్లారు. అమ్మవారికి నైవేద్యం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. హెచ్‌ఎం కొండ గోవర్ధన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. నిజామాబాద్ నగరంలోని ఫ్యూచర్ లైన్‌కిడ్స్ పాఠశాలలో అమ్మవారి ప్రతిమను ఏర్పాటు చేసి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. హెచ్‌ఎం ప్రియాంక, స్వప్న మాట్లాడుతూ.. బోనాల పండుగ విశిష్టతను విద్యార్థులకు వివరించారు.



రాంపూర్‌లో బోనాల ఊరేగింపు నిర్వహిస్తున్న జెడ్పీహెచ్‌ఎస్ విద్యార్థినులు



నగరంలోని ప్రయివేటు స్కూల్‌లో పూజలు నిర్వహిస్తున్న ఉపాధ్యాయినులు, విద్యార్థులు



సిర్‌పూర్ పాఠశాలలో..

క్లుప్తంగా

కస్తూర్బా పాఠశాల తనిఖీ



జక్రాన్‌పల్లి: మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని శనివారం ఆత్మ ప్రాజెక్టు డైరెక్టర్, మండల ప్రత్యేక అధికారి తిరుమల ప్రసాద్ తనిఖీ చేశారు. సిబ్బందితో మాట్లాడి, పాఠశాలలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో బాలికలకు మరికొన్ని మరుగుదొడ్లు నిర్మించాలని కోరారు. కిటికీలకు మరమ్మతులు చేపట్టాలని తెలిపారు. వాటర్ పైప్‌లైన్‌ను బాగు చేయించాలని ప్రిన్సిపాల్ స్వప్న కోరారు. ఉన్నతాధికారులకు నివేదిస్తామని ఆయన తెలిపారు. అనంతరం పీహెచ్‌సీని ఆయన సందర్శించారు. ఎంపీడీవో సతీష్‌కుమార్ తదితరులు ఉన్నారు.

వ్యాధి నిరోధక శక్తిపై అవగాహన కల్పించాలి



ఇందల్వాయి: శరీరంలో వ్యాధినిరోధక శక్తి, దానిని పెంపొందించే ఆహార అలవాట్లపై ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి అశోక్ ఆరోగ్య సిబ్బందికి సూచించారు. ఇందల్వాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం ఆయన తనిఖీ చేసి చిన్న పిల్లలకు ఇచ్చే వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్త పడాలన్నారు. హెచ్‌ఈవో శంకర్, సిబ్బంది విజయలక్ష్మి, వెంకట్ రెడ్డి, ఆనంద్ తదితరులు ఉన్నారు.

కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని ఏర్పాటుచేయాలి



సుభాష్‌నగర్: నగరశివారులోని కంఠేశ్వర్ బైపాస్ చౌరస్తాలో పద్మశాలీ జాతిపిత కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని ఏర్పాటుచేయాలని కొండా లక్ష్మణ్ బాపూజీ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు పెంట దత్తాద్రి కోరారు. ఈమేరకు వారు శనివారం కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతును కలిసి వినతిపత్రం అందజేశారు. ఈవిషయమై కలెక్టర్ సానుకూలంగా స్పందించి, త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని హామీనిచ్చారని దత్తాద్రి తెలిపారు. నాయకులు ఎస్‌ఆర్ సత్యపాల్, రవి, నారాయణ, సురేందర్, గంగరాజు, ధర్మవీర్, వెంకటేష్ పాల్గొన్నారు.

రెగ్యులర్ వీసీలను నియమించాలి



తెయూ(డిచ్‌పల్లి): రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీలకు వెంటనే రెగ్యులర్ వైస్–ఛాన్స్‌లర్లను నియమించాలని ఏబీవీపీ జాతీయ కార్యవర్గసభ్యుడు శివ డిమాండ్ చేశారు. ఈమేరకు తెలంగాణ యూనివర్సిటీలో శనివారం ఏబీవీపీ ఆధ్వర్యంలో 'యూనివర్సిటీలపై ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ ఉద్యమిద్దాం' అనే పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శివ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని బాగు చేయాలని, యూనివర్సిటీలకు అధిక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. లేదంటే ఏబీవీపీ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. వర్సిటీ ఏబీవీపీ అధ్యక్షుడు సాయికుమార్, అమృతాచారి, నాగరాజు, అనిల్, హరినాథ్, సమీర్, మోహన్, లెనిన్, సురేష్, గజేందర్, అక్షయ్, సాయి ఉన్నారు.

బడ్జెట్‌లో కార్మికులను విస్మరించారు



ఖలీల్‌వాడి: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్‌లో కార్మికులను విస్మరించాయని సీఐటీయూ, సీపీఎం నాయకులు అన్నారు. నగరంలోని సీఐటీయూ జిల్లా కార్యాలయంలో శనివారం ఆశా వర్కర్ల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ పథకాలలో పనిచేసే ఆశ వర్కర్లకు అంగన్‌వాడీలకు, మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనాలను అమలు చేయకపోవడం సరికాదన్నారు. యూనియన్ ప్రతినిధులు సుకన్య, రేణుక, స్వప్న, రమా, సవిత, ఆసియా, పద్మ, రేణుక, సుజాత, దివ్య, శోభ, సలీమా రాణి తదితరులు పాల్గొన్నారు.

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

సిరికొండ: సిబ్బంది విధి నిర్వహణల్లో నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని జిల్లా అదనపు కలెక్టర్ అంకిత్ హెచ్చరించారు. మండల పరిషత్ కార్యాలయంలోని ప్రజాపాలన కేంద్రాన్ని శనివారం ఆయన తనిఖీ చేశారు. ఇప్పటి వరకు ప్రజాపాలన దరఖాస్తులు ఎన్ని వచ్చాయని సిబ్బందిని ప్రశ్నిస్తే తగిన వివరాలు చెప్పకపోవడంతో వారి నిర్లక్ష్యంపై అసహనం వ్యక్తం చేశారు. మరోమారు ఇలా అలసత్వం వహించవద్దని హితవు పలికారు. పల్లె ప్రకృతి వనంను, జెడ్పీహెచ్‌ఎస్‌లో అమ్మ ఆదర్శ పాఠశాల పనులను, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. సిరికొండ సొసైటీ సిబ్బంది నిర్లక్ష్యం వల్ల రుణమాఫీకి అర్హులం కాలేకపోయామని కొందరు రైతులు అదనపు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. అధికారులతో మాట్లాడి తగిన చర్యలు తీసుకుంటామని వారికి ఆయన హామీ ఇచ్చారు. ఎంపీవో తారాచంద్, సూపరింటెండెంట్ లక్ష్మీపతి, పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

ధర్పల్లి : మండల కేంద్రంలో శనివారం అదనపు కలెక్టర్ అంకిత్ పర్యటించి పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. ఎంపీడీవో కార్యాలయంలోని ప్రజాపాలన సేవా కేంద్రాన్ని తనిఖీ చేసి, దరఖాస్తుల స్వీకరణ, ఆన్‌లైన్‌లో వచ్చే సమస్యలను సిబ్బందిని అడిగి తెలుసుకొని పలు సూచనలను చేశారు. అనంతరం ఐకేపీ, ఉపాధి హామీ కార్యాలయాలను తనిఖీ చేశారు. ఆయా కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు. సీనియర్ అసిస్టెంట్ గంగాధర్, సిబ్బంది ఉన్నారు.



సిరికొండలో సిబ్బందితో మాట్లాడుతున్న అడిషనల్ కలెక్టర్ అంకిత్

సంక్షిప్తం

విద్యార్థులకు క్రీడా దుస్తుల పంపిణీ



జక్రాన్‌పల్లి: మండలంలోని చింతలూర్ జెడ్పీ పాఠశాలలో విద్యార్థులకు ఆర్‌బీసీఎల్ ఫర్ ఎవర్ యూత్ సహకారంతో ఎస్సై తిరుపతి క్రీడా దుస్తులను వితరణ చేశారు. యూత్ సభ్యులు రఘువీర్‌గౌడ్, బాలకృష్ణ, చింటూ, లింబాద్రి, కొలిప్యాక్ సొసైటీ చైర్మన్ నాగుల శ్రీనివాస్, హెచ్‌ఎం లచ్చన్న పాల్గొన్నారు.

ఆదర్శ పాఠశాలలో న్యూట్రిషన్ డే



జక్రాన్‌పల్లి: మండలకేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో శనివారం ఏకోక్లబ్ ఫర్ మిషన్ లైఫ్, న్యూట్రిషన్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులకు ఫుడ్ ఫెస్టివల్, రంగోళి, చిత్రలేఖనం పోటీలను నిర్వహించారు. అనంతరం విద్యార్థులు మొక్కలు నాటారు. ప్రిన్సిపాల్ రాజేష్ రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆర్టీసీ సిబ్బందికి కంటి పరీక్షలు

ఖలీల్‌వాడి: నగరంలోని ఆర్టీసీ డిపో 2లో శనివారం ప్రమాద రహిత వారోత్సవాల్లో భాగంగా ఆర్టీసీ సిబ్బందికి కంటి పరీక్షలు నిర్వహించారు. వైద్యులు ప్రభాకర్, డిపో మేనేజర్ సాయన్న, ఉద్యోగులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత



మోపాల్(నిజామాబాద్‌రూరల్): మండలంలోని సిర్‌పూర్ జెడ్పీహెచ్‌ఎస్ విద్యార్థి సంధ్యకు శనివారం గోర్టీ ఈశ్వర ట్రస్ట్ వ్యవస్థాపకుడు ఉషా బాలాపవన్ కుమార్ సహకారంతో ఉమ్మడి జిల్లాల అధ్యక్షుడు పాట్కూరి తిరుపతిరెడ్డి రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు. హెచ్‌ఎం సత్యనారాయణ, మాజీ సర్పంచ్ ముత్యంరెడ్డి, గ్రామస్తులు సంజీవ్‌రెడ్డి, వీడీసీ సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అబ్దుల్ కలాంకు ఘన నివాళి



సిరికొండ: మండల కేంద్రంలోని సత్యశోధక్ పాఠశాల, కిడ్స్‌పార్క్ పాఠశాలలో శనివారం మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం 9వ వర్ధంతి నిర్వహించారు. ఈసందర్భంగా ఉపాధ్యాయులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సత్యశోధక్ పాఠశాల ప్రిన్సిపాల్ నర్సయ్య, ఉపాధ్యాయులు, కిడ్స్ పార్క్ పాఠశాల కరస్పాండెంట్ జాకీర్ హుస్సేన్ పాల్గొన్నారు.

విద్యారంగానికి అరకొర నిధులు

నిజామాబాద్‌అర్బన్: రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో విద్యారంగానికి అరకొర నిధులు విడుదల చేసిందని టీజీవీపీ జిల్లా అధ్యక్షుడు కళ్యాణ్ అన్నారు. నగరంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ యూనివర్సిటీకి రూ.200 కోట్లు జిల్లాలోని విద్యారంగానికి రూ.100 కోట్ల నిధులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. నాయకులు అనిరుధ్, వినయ్, మహేష్, గంగాధర్, రాజు, సర్వేశ్ పాల్గొన్నారు.

లైబ్రరీకి పుస్తకాల అందజేత



నిజామాబాద్‌అర్బన్: జిల్లా కేంద్ర గ్రంథాలయంలో శనివారం రిటైర్డ్ కోపరేటివ్ సబ్ రిజిస్ట్రార్ సిలువేరు భూమయ్య పలు పుస్తకాలు వితరణ చేశారు. గ్రంథాలయ సిబ్బంది, పాఠకులు పాల్గొన్నారు.

జాబ్‌మేళాలో 30 మందికి ఉద్యోగాలు



నిజామాబాద్‌అర్బన్: నగరంలోని వాగ్దేవి డిగ్రీ కళాశాలలో శనివారం నిర్వహించిన మెగా జాబ్ మేళాలో 30మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారు. సుమారు 80 మంది అభ్యర్థులు జాబ్‌మేళాలకు హాజరవ్వగా యాక్సిస్ బ్యాంక్ 12 మంది, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ 18 మంది అభ్యర్థులను ఎంపిక చేసి, ఉద్యోగ నియమకపత్రాలను అందజేశారు. ప్లేస్మెంట్ అధికారి రవీంద్రరావు, వినయ్‌కుమార్, సృజన్ కుమార్‌రెడ్డి, ప్రిన్సిపాల్ వెంకటరెడ్డి, అధ్యాపకులు దత్తు, వేణుగోపాల్, శ్రీహరి, హరీష్ పాల్గొన్నారు.

పెండింగ్ పనులు పూర్తి చేయించాలి



డొంకేశ్వర్: అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమం కింద ప్రభుత్వ పాఠశాలల్లో పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయించాలని మండల ప్రత్యేకాధికారి జగన్నాథచారి ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. మండలంలోని దత్తాపూర్, మారంపల్లి, గంగాసముందర్ గ్రామాల్లో శనివారం పర్యటించారు. దత్తాపూర్ పల్లె ప్రకృతివనాన్ని పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. మారంపల్లిలో మొక్కలు నాటారు.

వేతనాలను చెల్లించాలి



ఖలీల్‌వాడి: జిల్లాలోని గుత్ప, అలీసాగర్ లిఫ్ట్ ఇరిగేషన్‌లో పనిచేసే కాంట్రాక్ట్ కార్మికులకు పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని కార్మిక సంఘ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరు శనివారం వారు నగరంలోని జిల్లా లేబర్ ఆఫీస్ ఎదుట కార్మికులు ధర్నా నిర్వహించి తమ సమస్యలను పరిష్కరించాలని నినాదాలు చేశారు. లేబర్ అధికారికి వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా యూనియన్ అధ్యక్షుడు, సీపీఎం జిల్లా కార్యదర్శి రమేష్ బాబు మాట్లాడుతూ.. కార్మికులకు గత ఐదు నెలలుగా వేతనాలు చెల్లించకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. వెంటనే అధికారులను కాంట్రాక్టర్‌ను లేబర్ అధికారులు చర్చలకు పిలిచి సమస్యను పరిష్కరించాలన్నారు. కార్మికులు గణేష్, మైపాల్, కార్తీక్, బుచ్చన్న, అజయ్, సందీప్, ప్రవీణ్, రవి పాల్గొన్నారు.

హామీలను నెరవేర్చాలి

ఖలీల్‌వాడి: ఎన్నికల్లో మధ్యాహ్న భోజన కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని సీపీఐ జిల్లా కార్యదర్శి సుధాకర్ డిమాండ్ చేశారు. నగరంలోని సీపీఐ జిల్లా కార్యాలయంలో శనివారం మధ్యాహ్న భోజన కార్మికుల జిల్లా సమితి సమావేశం నిర్వహించారు. సుధాకర్ మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి ఎండీఎం కార్మికుల సమస్యలను పరిష్కరించాలన్నారు. నాయకులు నర్సింగరావు, ఓమయ్య, సాయమ్మ, సునీత, రూప, పోసాని, సుజాత, బాల్‌రాజ్, రాజు పాల్గొన్నారు.

రోడ్డు ఇలా.. వెళ్లేదెలా?



ఇందల్వాయి: మండలంలోని రాంపూర్‌కు వెళ్లే రోడ్డు సమీపంలో గిరిజన బాలికల సంక్షేమ రెసిడెన్షియన్ కళాశాల, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలు ఉన్నాయి. ఆయా విద్యాలయాలు ఏర్పాటు చేసి నెలలు గడుస్తున్నా.. ఇప్పటికీ బీటీ రోడ్డు వేయలేదు. దీంతో ప్రస్తుతం ఉన్న మట్టి రోడ్డు వర్షాలకు పూర్తిగా బురదమయంగా మారింది. నిత్యం ఉపాధ్యాయులు, సిబ్బందికి ఈ బురద రోడ్డులో వెళ్లడం ఇబ్బందిగా మారింది. ప్రతీ వర్షాకాలం ఇదే పరిస్థితి పునరావృతం అవుతుందని వారు అసహనం వ్యక్తం చేస్తున్నారు. గతంలో అధికారులు, ప్రజాప్రతినిధులు పాఠశాలలను సందర్శించినా సమస్య మాత్రం తీరడం లేదన్నారు. ఇప్పటికైనా పాలకులు స్పందించి బీటీ రోడ్డు వేయాలని ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

బహుజన రాజ్యాధికారమే ప్రజాసమస్యలకు పరిష్కారం



ఖలీల్‌వాడి: బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ అగ్రకుల పేదలైన బహుజన ప్రజల సమస్యలు బహుజన రాజ్యాధికారం ద్వారా మాత్రమే పరిష్కారమవుతాయని హైకోర్టు రిటైర్డ్ జడ్జి చంద్రకుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలోని న్యూ అంబేడ్కర్ భవన్‌లో శనివారం బీఎల్‌ఎఫ్ ఆధ్వర్యంలో నిజామాబాద్, కామారెడ్డి ఉమ్మడి భూ సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై, మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా భూ సదస్సుల ద్వారా బహుజన శ్రామిక ప్రజలకు ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు, ధరణి ఇతర భూ సమస్యలనపై పోరాడుతున్న బీఎల్‌ఎఫ్‌ను అభినందిస్తూపోరాటాలకు మద్దతు తెలిపారు. చైర్మన్ నల్లా సూర్యప్రకాష్ మాట్లాడుతూ.. బీఎల్‌ఎఫ్‌ను గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా ఎదగడానికి కృషి చేయా లని పిలుపునిచ్చారు. నాయకులు దండి వెంకట్, లత, శ్రీనివాస్, వనం సుధాకర్, వెంకటస్వామి, సిద్ధిరాములు, రమేష్ సాయి కృష్ణ, అశోక గౌడ్, జగదీష్, మధు పాల్గొన్నారు.

నేటి చిత్రం..



కోటగల్లిలో రోడ్డుపై పేరుకుపోయిన చెత్తాచెదారం

రోడ్డుపైనే చెత్తాచెదారం

నగరంలోని కోటగల్లీ ప్రాంతంలో గల రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద రోడ్డుపై చెత్తాచెదారం పేరుకుపోయింది. పరిసరాల్లో దుర్వాసన వెదజల్లడంతో స్థానికులు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. మున్సిపల్ అధికారులు స్పందించి వెంటనే రోడ్డుపై పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

–సాక్షిస్టాఫ్ ఫొటోగ్రాఫర్, నిజామాబాద్

మొక్కలను నాటి, సంరక్షించాలి

నిజామాబాద్‌రూరల్: ప్రతిఒక్కరూ మొక్కలను నాటి, సంరక్షించాలని గుండారం ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు తెలిపారు. రూరల్ మండలంలోని గుండారం ఉన్నత పాఠశాలలో శనివారం వన మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. చెట్లను రక్షిస్తామని విద్యార్థులతో హెచ్‌ఎం అమర్ నాథ్ ప్రతిజ్ఞ చేయించారు. ఉపాధ్యాయులు అహల్య, పుష్పలత, భగవాన్ దాస్, వినోద్ కుమార్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



మొక్కలను నాటుతున్న విద్యార్థులు, టీచర్లు

మైనర్లు బైక్‌లపై కళాశాలలకు వస్తే అనుమతి ఇవ్వొద్దు



ఖలీల్‌వాడి: కళాశాలలకు మైనర్లు ద్విచక్రవాహనాలతో వస్తే అనుమతి ఇవ్వొద్దని ట్రాఫిక్ ఏసీపీ నారాయణ నగరంలోని కళాశాలల యాజమాన్యాలకు సూచించారు. నగరంలోని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో శనివారం ఆయన వివిధ కళాశాలలు, పాఠశాలల యాజమాన్యంతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ.. పిల్లలు ఎవరైనా బైక్ మీద వస్తే రానివ్వొద్దని, వారిని స్కూల్స్ వద్ద దింపడానికి తీసుకువెళ్లడానికి మైనర్ డ్రైవింగ్ చేసుకుంటూ వస్తే స్కూల్ ఆవరణలోనికి అనుమతించవద్దన్నారు. అలాగే కాలేజ్ స్టూడెంట్స్ మైనర్ డ్రైవింగ్ చేస్తూ కాలేజీకి వస్తే రానీయకూడదన్నారు. పేరెంట్స్ మీటింగ్ కండక్ట్ చేసినప్పుడు స్పష్టంగా పిల్లల తల్లిదండ్రులకు ఈవిషయంపై చెప్పాలన్నారు. ట్రాఫిక్ సీఐలు వెంకటనారాయణ, చందర్ రాథోడ్, ఎస్సై రహమతుల్లా, ఆర్ఎస్సై సుమన్, చంద్రశేఖర్ ఉన్నారు.

రోడ్లపై గుంతల పూడ్చివేత



ఖలీల్‌వాడి: నగరంలో నేడు ఊర పండుగ సందర్భంగా రహదారులపై ఉన్న గుంతలను ట్రాఫిక్ పోలీసులు పూడ్చివేయించారు. పండుగ సందర్భంగా ట్రాఫిక్ మళ్లింపు ఉండటంతో ఆర్‌అండ్‌బీ, రైల్వే స్టేషన్, ఆర్టీసీ బస్సులు ఆగే స్థలాల్లోని గుంతలను కాంక్రీట్‌తో పూడ్చివేయించారు. ట్రాఫిక్ ఏసీపీ నారాయణ, సీఐ వెంకటనారయణ, సిబ్బంది ఉన్నారు.

మాంసం ధరలు

చికెన్	ధరలు	డ్రెస్డ్	160
	(కిలోకు)	లైవ్	120
స్కిన్‌లెస్	200	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	72,000	వెండి (కిలో)	87,000
22 క్యారెట్స్	66,415		

– నిజామాబాద్ బిజినెస్

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	30	50	గాజరుగడ్డ	35	50
బెండకాయ	40	60	పచ్చిమిర్చి	40	60
బీరకాయ	40	60	దోసకాయ	20	40
దొండకాయ	25	50	ఆలుగడ్డ	40	60
బీర్నిసుకాయ	80	120	గోబిగడ్డ	25	50
కాకరకాయ	35	50	గోబిపువ్వు	50	70
వంకాయ	40	60	బీట్‌రూట్	30	50
పాలకూర	40	60	కరివేపాకు	40	60
మెంతికూర	60	80	చామగడ్డ	40	60
కొత్తిమీర	30	50	గోరుచిక్కుడు	40	60
పుదీనా	100	130	చిక్కుడుకాయ	50	75
క్యాప్సికం	50	75			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	రాయన్ (తెలుగు) - 10.45 1.35 4.30 7.25 10.20
స్క్రీన్-2	కల్కి 2898 2డీ (తెలుగు) - 4.15 10.20 డెడ్‌పూల్-3డీ(తెలుగు) - 1.40, 7.30
స్క్రీన్-3	డెడ్‌పూల్ - 3డీ (తెలుగు) - 10.40 10.40, డెడ్‌పూల్ - 3డీ (ఇంగ్లీష్) - 4.45 కల్కి-2898 2డీ(తెలుగు) -1.20 7.20

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	డెడ్‌పూల్-3డీ(తెలుగు)-11.15,1.15 డెడ్‌పూల్-3డీ(ఇంగ్లీష్)-4.15,7.15, 10.15
స్క్రీన్-2	కల్కి 2898 ఏడీ(తెలుగు)- 11.20 6.15 రాయన్(తెలుగు)- 3.05 10.00
స్క్రీన్-3	బాడ్ న్యూజ్ (హిందీ)-10.00,4.15, 10.30 పురుషోత్తముడు(తెలుగు)- 1.05,7.20
స్క్రీన్ -4	రామ్ ఎన్‌ఆర్‌ఐ(తెలుగు)-10.10 గల్లీ గ్యాంగ్‌స్టార్స్(తెలుగు)- 1.00 ట్విస్టర్స్(ఇంగ్లీష్)-4.20 రాయన్(తెలుగు)- 7.10 పురుషోత్తముడు(తెలుగు)-10.20
దేవి	రాయన్ (తెలుగు)
నటరాజ్	డెడ్‌పూల్ (తెలుగు)
విజయ్	కల్కి-2898 ఏడీ(తెలుగు)